క్లుప్తంగా

ఇజ్రాయిల్ ఆర్థిక మంత్రి పర్యటనపై నిరసన



ఇజ్రాయిల్ ఆర్థిక మంత్రి గో బ్యాక్ అంటూ నినదిస్తున్న నాయకులు

ఏలూరు (టూటౌన్): గాజాలో ఇజ్రాయిల్ మారణ హోమం కొనసాగుతున్నందున ఇజ్రాయిల్ ఆర్థిక మంత్రి బేజలేల్ స్మార్ట్ రిచ్ గో బ్యాక్ అంటూ సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పాత బస్టాండ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ధర్నా చేశారు. పార్టీ ఏలూరు నగర కార్యదర్శి బద్దా వెంకట్రావు మాట్లాడుతూ గాజాలో తక్షణ శాశ్వత కాల్పుల విరమణ ప్రకటించాలని, పాలస్తీనాలో మరణ హోమానికి కారకులైన ఆ దేశ ప్రధాని నెతన్యాహు, ఇతర నాయకులపై విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. మరణ హోమానికి నిరసనగా భారత్ ప్రభుత్వం ఇజ్రాయిల్ ప్రభుత్వంతో ఉన్న అన్ని సంబంధాలను తగ్గించుకోవాలని కోరారు. ఇఫ్టూ నగర ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు, నాయకులు మంగం అప్పారావు, మంగరాజు రాము, నవుడు నెహ్రూ బాబు తదితరులు పాల్గొన్నారు.

హక్కులు, విధులపై అవగాహన



ఎంపీడీఓ శ్రీలత

దెందులూరు: పాలనాపరమైన అవగాహన పెంపొందించుకోవాలని ఏలూరు రూరల్ ఎంపీడీఓ జిల్లా డ్వామా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీలత అన్నారు. బుధవారం దెందులూరు మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు రఘు, సునీత, నవ్య, అమల, కనకదుర్గ, ఎంపీటీసీ సభ్యులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు ఒకరోజు శిక్షణ ఏర్పాటుచేశారు. ప్రజా ప్రతినిధుల హక్కులు, విధులు శాఖా పరమైన నిబంధనలపై అవగాహన కల్పించారు.

రేపు పీఈటీల సర్వసభ్య సమావేశం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సర్వసభ్య సమావేశం ఈ నెల 12న ఉదయం 9 గంటలకు స్థానిక కేపీడీటీ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో ప్రారంభమవుతుందని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్–14, –17 పూర్వపు పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శులు కె.అలివేలు మంగ, కె.దుర్గా ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల, డివిజన్ స్థాయిల్లో నిర్వహించే క్రీడా పోటీలు, జిల్లా స్థాయి క్రీడా ఎంపికల తేదీలు, వేదికలపై చర్చించి ఖరారు చేయనున్నట్టు పేర్కొన్నారు. అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో పని చేసే వ్యాయామ విద్య ఉపాధ్యాయులు విధిగా హాజరు కావాలని కోరారు.

వర్షాకాలం.. జరజాగ్రత్త

- దోమలతో విషజ్వరాలు
- నీటి కాలుష్యంతో అంటువ్యాధులు

ఏలూరు టౌన్ : వర్షాకాలంలో దోమలు విజృంభించి, నీటి కాలుష్యం ఏర్పడి వ్యాధుల ప్రబలే ప్రమాదం ఉందని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఏలూరు నగరంలో డెంగీ దోమల ప్రభావం ఉండడంతో పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచిస్తున్నారు. ఏజెన్సీతో పాటు ఏలూరు నగరం, వట్లూరు గ్రామంలోనూ డెంగీ దోమలు అధికంగా ఉన్నట్టు చెబుతున్నారు.

జాగ్రత్తలు పాటించాలి

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఇంటి ప్రాంగణంలోని నీటి తొట్టెలు, డ్రమ్ములు, వర్షపునీటి నిల్వ ప్రాంతాలు, రుబ్బురోళ్లు, మొక్కల కుండీలు, ఎయిర్ కూలర్లు వంటివాటిలో నీటి నిల్వలు లేకుండా వారంలో ఒకసారి తప్పనిసరిగా శుభ్రం చేసుకోవాలి. ఇంటిలో దోమతెరలు వినియోగించాలి. నీటి కాలుష్యం బారినపడకుండా కాచి చల్లార్చిన నీటిని తాగాలి. రోడ్లపక్కన విక్రయించే ఆహార పదార్థాలను తినకూడదు. టైఫాయిడ్, డయేరియా వంటి వ్యాధులను అరికట్టేందుకు వైద్యుల సూచనలు పాటించాలి. జ్వరం తరచు వస్తుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని మోతేవారితోట యూపీహెచ్‌సీ వైద్యాధికారి మానస సూచిస్తున్నారు.

ఏలూరు, వట్లూరు ప్రాంతంలో డెంగీ, విషజ్వరాల కేసులు ఇవీ..

2020	35	2023	86
2021	78	2024	96
2022	113	2025 (ప్రస్తుతం)	16



మోతేవారి తోట ప్రాంతంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ మానస, సిబ్బంది (ఫైల్)

పరిశుభ్రత పాటించాలి



వర్షాకాలంలో ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా వారానికి ఒక రోజు డ్రై డే పాటించాలి. తీవ్రమైన జ్వరం వస్తే వెంటనే ఆరోగ్య కేంద్రంలోని వైద్యులను సంప్రదించాలి. ఏలూరు నగరంలో కొన్ని చోట్ల దోమలను అరికట్టేందుకు డ్రెయినేజీలు, నీటి కుంటల్లో మందును పిచికారీ చేయిస్తున్నాం. డెంగీ, మలేరియా, చికెన్ గున్యా వంటి వాటిపై అప్రమత్తంగా ఉండాలి.

– జి.గోవిందరావు, అసిస్టెంట్ మలేరియా నివారణ అధికారి, ఏలూరు

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



వైఎస్సార్‌సీపీ ఏలూరు నియోజకవర్గ సమన్వయకర్త జయప్రకాష్‌ను కలిసిన కిషోర్, కార్యకర్తలు

ఏలూరు టౌన్: వైఎస్సార్‌సీపీని ఏలూరు నియోజకవర్గంలో మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు చిత్తశుద్ధితో పనిచేయాలని పార్టీ సమన్వయకర్త మామిళ్లపల్లి జయప్రకాష్ (జేపీ) అన్నారు. వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ ఏలూరు జిల్లా సెక్రటరీగా నూతనంగా నియమితులైన తోటకూర కిషోర్ మర్యాదపూర్వకంగా జేపీని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఏలూరు జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావుకు ధన్యవాదాలు తెలిపారు.

ప్రభాకరరావుకు పరామర్శ

ఏలూరు టౌన్: వైఎస్సార్‌సీపీ కార్యకర్త తాడేపల్లి ప్రభాకర్‌రావును ఆయన ఇంటి వద్ద ఆ పార్టీ ఏలూరు సమన్వయకర్త మామిళ్లపల్లి జయప్రకాష్ (జేపీ) పరామర్శించారు. ఇటీవల తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొంది కోలుకున్న ప్రభాకరరావు ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో ఆరోగ్యంతో ఉండాలని జేపీ ఆకాంక్షించారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో నాయకులు నూకపెయ్యి సుధీర్‌బాబు, నెరుసు చిరంజీవి, లంకలపల్లి గణేష్, మున్నుల జాన్‌గురునాథ్, కొల్లిపాక సురేష్, బోగాది ప్రభాకర్, తులసీ, దేవరకొండ నాగేశ్వరరావు, నేతల కోటి, జంపన నాగేశ్వరరావు, బల్ల రమేష్, ఉయ్యాల గణేష్, రావి నాని, రావి సునీత, శానంపూడి నాగరాజు, పదం రాము, ఉదయభాస్కర్, దవులూరి రవి, ఈశ్వరరావు, కృష్ణ, వంశీ, అనిల్, పోతురాజు, గణేష్, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.



ప్రభాకరరావును పరామర్శిస్తున్న జేపీ

మంచినీటి సమస్యను పరిష్కరించాలి



కుమ్మరిరేవు ప్రాంతంలో ధర్నా చేస్తున్న నాయకులు

ఏలూరు (టూటౌన్): కుమ్మరి రేవు మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం ధర్నా చేశారు. ఏలూరు నగరంలోని కుమ్మరి రేవు ప్రాంతంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ కుమ్మర రేవులో గత 25 ఏళ్లుగా నిరుపేదలు సీపీఎం నాయకత్వంలో గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారని, ప్రభుత్వాలు మారుతున్నా ఇక్కడ మంచి నీరు, రోడ్లు, డ్రెయినేజీ వంటి కనీస సౌకర్యాలు కల్పించకపోవడం దారుణమని అన్నారు. పార్టీ ఏలూరు నగర కమిటీ సభ్యులు జె.గోపి, ఎం ఇస్సాక్‌లు మాట్లాడారు. ఇంటింటికి సీపీఎం కార్యక్రమంలో కుమ్మరి రేవు శాఖ కార్యదర్శి జి ఏసుబాబు, ఈ దుర్గారావు, త్రిమూర్తులమ్మ, రాణి, కళావతి, సీపీఎం జిల్లా నాయకులు నాగమణి, రామకృష్ణ, కారం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కిషోర వికాసం 2.0పై అవగాహన



సదస్సులో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ టి.జోషి

ఏలూరు (టూటౌన్): స్థానిక రామానగర్ కాలనీలో బుధవారం కిషోర వికాసం 2.0పై అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ టి.జోషి, హెచ్‌ఎం రోజలిన్ చదువు ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. మహిళా సంరక్షణ కార్యదర్శి అరుణకుమారి మాట్లాడుతూ బాల్యవివాహాలు చేసుకోవడం చట్ట రీత్యా నేరమని, పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. ఏఎన్‌ఎం కనకదుర్గ, ఎంఎల్‌హెచ్‌పీ నాగలక్ష్మిలు వ్యక్తిగత పరిశుభ్రత, నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఐరన్ టాబ్లెట్స్, ఐరన్‌తో కూడిన ఆహారం తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో అగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, పిల్లలు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	24	అరటి కాయ (1)	06–08
వంకాయలు (గులాబీ)	34	చిక్కుడు కాయలు	60
వంకాయలు (కాంతులు)	38	బీన్లచిక్కుడు	00
వంకాయలు (తెలుపు)	30	చామదుంపలు	36
బెండకాయలు	20	ములక్కాడలు	10, 15
పచ్చిమిర్చి	54	కంద	00
కాకర కాయలు	38	బీట్‌రూట్	38
బీరకాయలు	30	కీరా దోస	40
బీరకాయలు (పందిరి)	36	ఫ్రెంచ్‌బీన్స్	80
క్యాబేజీ	26	అల్లం	70–90
క్యారెట్	44	కొత్తిమీర (కట్ట)	25
దొండకాయలు	40	పాలకూర	10
బంగాళదుంపలు	34	తోటకూర	10
ఉల్లిపాయలు	15	చుక్కకూర	10
గోరుచిక్కుడు	40	గోంగూర	07–10
దోసకాయలు	26–30	పుదీనా	05
ఆనబకాయ (1)	20–25	క్యాప్సికమ్	80
పొట్లకాయ(1)	20–25	చిలకడదుంప	48

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ (ఇంద్ర)	21.00	24
ఏలూరు – జీడిమెట్ల (ఈసీఐఎల్) (ఇంద్ర)	21.30	33
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	34
ఏలూరు – బీహెచ్‌ఈఎల్ (స్టార్ లైనర్ నాన్‌ఏసీ స్లీపర్)	22.30	24
ఏలూరు – అమరావతి (ఇంద్ర)	19.00	రద్దు

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో సీట్లు
ఏలూరు –బీహెచ్‌ఈఎల్	21.45	4820	27
ఏలూరు –బీహెచ్‌ఈఎల్	21.15	4822	23
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	23
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	10.45	4798	28
ఏలూరు –జీడిమెట్ల వయా ఖమ్మం	21.15	4802	28
ఏలూరు – బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	26
ఏలూరు –ఈసీఐఎల్	22.30	4814	29
ఏలూరు – తిరుపతి	16.00	4830	28

ప్రశాంతంగా గణపతి నవరాత్రులు



సమావేశంలో మాట్లాడుతున్న నారా శేషు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): జిల్లాలో గణపతి నవరాత్రి మహోత్సవాలు అధికారులు, ఉత్సవ కమిటీల సహకారంతో ప్రశాంత వాతావరణంలో జరిగాయని ఏపీ గణేష్ ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షుడు నారా శేషు అన్నారు. బుధవారం స్థానిక ఎన్ స్క్వేర్‌లో ఉత్సవాలపై సమావేశం నిర్వహించారు. తమ సమితి ఆధ్వర్యంలో సింగిల్ విండో విధానంలో అనుమతులు ఇప్పించి నిర్వాహకులకు ఆర్థిక భారం తగ్గించామన్నారు. సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ లునాని మాట్లాడుతూ గణేష్ మండపాల నిర్వాహకులకు తమ సమితి ఆధ్వర్యంలో అండగా నిలిచామన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ విజయవాడ విభాగ్ ప్రచారక్ నవీ మాట్లాడుతూ గణేష్ ఉత్సవ సమితి రాష్ట్రంలో నిమజ్జనంలో జరిగిన ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబాలకు అండగా నిలిచామన్నారు. జిల్లా సమితి గౌరవాధ్యక్షుడు పేరిచర్ల రామరాజు, ఉపాధ్యక్షుడు పయిడేటి రఘు, చిదరబోయిన శ్రీనివాసరావు, ప్రచార కార్యదర్శి రాజనాల రామచంద్రరావు, సభ్యులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

కామవరపుకోట: బాలింతలు, గర్భిణులు పోషణతో కూడిన ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు సుమ అన్నారు. బుధవారం తడికలపూడి సచివాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో గర్భిణులకు సుఖ ప్రసవాలపై అవగాహన కల్పించారు. నెలలు నిండిన ప్రతి గర్భిణీ ఆపరేషన్ లేకుండా సుఖ ప్రసవానికి తాను గర్భం దాల్చిన రోజు నుంచి డెలివరీ అయ్యే వరకు మంచి ఆరోగ్య అలవాట్లు చేసుకోవాలి సూచించారు. పండ్లు, కూరగాయలు, గుడ్లు, మాంసం, చేపలు వంటి పోషకాలు గల ఆహారాన్ని తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం తేలికపాటి వాయమాలు చేస్తూ కొద్ది దూరం నడుస్తూ ఉంటే తల్లికి బిడ్డకి కూడా మంచి ఆరోగ్యం ఏర్పడుతుందని వివరించారు.

చెరువులను తలపిస్తున్న గుంతలు

- అధ్వానంగా చింతలపూడి – టి.నరసాపురం రహదారి
- ప్రయాణానికి పాట్లు



టి.నరసాపురం యూనియన్ బ్యాంకు ఎదుట చెరువులను తలపిస్తున్న రోడ్డు

టి.నరసాపురం: టి.నరసాపురం – చింతలపూడి వరకు ఉన్న 10 కిలో మీటర్ల రహదారి అధ్వానంగా మారింది. ఈ రహదారిపై అడుగడుగునా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి చెరువులను తలపిస్తున్నాయి. ఈ మార్గంలో 10 నిమిషాలు పట్టే ప్రయాణం దాదాపు గంట సమయం పడుతోందంటే రోడ్డు దుస్థితిని అర్థం చేసుకోవచ్చు. దీంతో రాకపోకలకు టి.నరసాపురం మండల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం గోతులను పూడ్చి మరమ్మతులు కూడా చేపట్టడం లేదని వారు వాపోతున్నారు.

వినతులపై స్పందన కరువు

ఈ రహదారిని అభివృద్ధి చేయాలని మండల ప్రజలు, సామాజికవేత్తలు ప్రభుత్వానికి, జిల్లా అధికారులకు వందల సార్లు వినతులు సమర్పించారు. పీజీఆర్‌ఎస్‌లో పదుల సంఖ్యలో మొరపెట్టుకున్నారు. అయినా ఏ మాత్రం ప్రయోజనం లేకుండా పోయింది. ఈ తరుణంలో 10 రోజుల క్రితం టి.నరసాపురానికి చెందిన సామాజిక వేత్త కటకం వెంకటేశ్వరరావు కొద్ది మంది ఆర్థిక సాయంతో తన సొజన్యంతో దాదాపు రూ.87 వేలు ఖర్చుచేసి జేసీబీ సాయంతో కొంత వరకు గోతులను పూడ్పించారు. టి.నరసాపురం మండల ప్రజలు ప్రతి నిత్యం, ప్రతి చిన్న అవసరానికి 10 కిలో మీటర్ల దూరంలో ఉన్న చింతలపూడిపైనే ఆధారపడి ఉన్నారు. మెరుగైన వైద్యం కోసం, నిత్యావసరాల కోసం నిత్యం చింతలపూడి వెళ్లాల్సిందే. 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న చింతలపూడి వెళ్లడానికి తెడ్లం, ప్రగడవరం తిరిగి 20 కిలో మీటర్లకు పైగా ప్రయాణించాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో అటు ఆర్థికంగా, అటు సమయాన్ని వృథా చేసుకుంటున్నామని ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వం రహదారి ప్రాధాన్యతను గుర్తించి చింతలపూడి నుంచి టి.నరసాపురం వరకు రహదారిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని ముక్త కంఠంతో కోరుతున్నారు.



అధ్వానంగా ఉన్న చింతలపూడి - టి.నరసాపురం రహదారి

రోడ్డును అభివృద్ధి చేయాలి



టి.నరసాపురం – చింతలపూడి రహదారి ఏళ్ల తరబడి అధ్వానంగా ఉండటంతో దాతల సహకారంతో కొంత మేరకు గోతులను సరిచేశాం. మళ్లీ వర్షాలకు గోతులమయంగా మారింది. ప్రభుత్వం పూర్తిస్థాయిలో రహదారిని అభివృద్ధి చేయాలి.

– కటకం వెంకటేశ్వరరావు, సామాజికవేత్త, టి.నరసాపురం

ప్రభుత్వం స్పందించాలి



ఏ సమస్యకయినా కొద్ది కాలంలోనే పరిష్కారం లభిస్తుంది. కాని, చింతలపూడి, టి.నరసాపురం రహదారి 15 ఏళ్లుగా పరిష్కారం దొరకడంలేదు. ఫలితంగా రోడ్డు అధ్వానంగా మారింది. ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ఈ రహదారిని అభివృద్ధి చేయాలి.

– బిక్కి సైదయ్య, ప్రైవేట్ ఉద్యోగి, టి.నరసాపురం

రైల్వే గేటు మూసివేత నిర్ణయం మానుకోవాలి

భీమడోలు: జాతీయ, రాష్ట్రీయ రహదారులను కలిపే భీమడోలు రైల్వే గేటును మూసివేస్తే జనజీవనం అస్తవ్యస్తంగా మారుతుందని, రైల్వే గేటు మూసివేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ గ్రామస్తులు తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం సాయంత్రం భీమడోలు రైల్వే గేటు మూసివేయాలన్న నిర్ణయంపై రెవెన్యూ, పంచాయతీ అధికారులు గ్రామసభను ఏర్పాటు చేశారు. రైల్వే గేటు మూసి వేసేందుకు రైల్వే శాఖ తీసుకున్న నిర్ణయాన్ని సంబంధిత అధికారులు గ్రామస్తులకు వివరించారు. దీంతో వారు రైల్వే గేటు మూతను ముక్తకంఠంతో వ్యతిరేకించారు. అనంతరం వినతి పత్రాన్ని అందించారు. భీమడోలు పంచాయతీ పరిధిలోని పెదలింగంపాడు, చినలింగంపాడు, దిగురుపాటి దిబ్బ గ్రామాలకు చెందిన 3 వేల మంది, 5 వేల ఎకరాల్లోని వరి చేలు, ఆక్వా చెరువులు రైల్వే గేటుకు అవతల పక్క ఉన్నాయని, నిత్యం ఆ గ్రామాల ప్రజలు, విద్యార్థులు, రైతులు భీమడోలు గ్రామానికి రాకపోకలు సాగిస్తున్నాయని, రైల్వే గేటు మూసి వేస్తే వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుందని, దీని వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని వారు వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే గేటు మూసివేతను ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోమని తేల్చి చెప్పారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని పంచాయతీ కార్యదర్శి కేవీ తనూజ తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ శేషపు శేషగిరి, వీఆర్వోలు వెజ్జు వినయ్, వీరప్రతాప్, గ్రామ ప్రముఖులు చింతా శ్రీరామచంద్రమూర్తి, కుక్కల ప్రసాద్, పైడిమాల యుగంధర్, ముప్పిరిశెట్టి సుబ్రహ్మణ్యం, ఈతకోట సత్యకృష్ణ, ఆదిరెడ్డి సత్యనారాయణ, వెంకటరమణ, రామిశెట్టి గోపి, బెంజిమన్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్లై ఓవర్ నిర్మాణానికి సహకరించాలి

ఉంగుటూరు: ఫ్లై ఓవర్ నిర్మాణం పూర్తయితే రైల్వేగేటు సమస్య ఉండదని డీటీ పోతురాజు తెలిపారు. బుధవారం కైకరం పంచాయతీ కార్యాలయం వద్ద ప్రజలకు ఫ్లైఓవర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీటీ మాట్లాడుతూ ఫ్లైఓవర్ మంజూరైందని నిర్మాణానికి అందరూ సహకరించాలని కోరారు. అభ్యంతరాలు ఉంటే తెలియజేయొచ్చన్నారు. వీఆర్వో నాగేశ్వరరావు, సర్పంచి సలగల గోపి, సర్వేయర్లు, ప్రజలు పాల్గొన్నారు.



భీమడోలు పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

సీఏలను తొలగించడం అన్యాయం



సందీప్‌కు వినతి పత్రం అందిస్తున్న బాధిత డ్వాక్రా సీఏలు

లింగపాలెం: మండలంలో వైఎస్సార్‌సీపీ సానుభూతి పరులంటూ 11 మంది డ్వాక్రా సీఏలను తొలగించడం అన్యాయమని ఆ పార్టీ చింతలపూడి నియోజకవర్గం నాయకుడు సొంగా సందీప్ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చిన్న ఉద్యోగులను తొలగిస్తూ వారి జీవనాధారం లేకుండా చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తున్నట్టు ఆయన చెప్పారు. తక్షణమే తొలగించిన సీఏలు ఎస్ మేరి (శ్రీకాకొల్లువారి గూడెం, పాశ్వానగరం), సీహెచ్ నిర్మల (భోగోలు), యు.మార్తమ్మ (రంగాపురం), టి.మరియకుమారి (తొమ్మంద్రుగూడెం), యు.సిద్ధమ్మ (తిమ్మక్కపాలెం), ఎస్ విజయకుమారి (శింగగూడెం), ఎ.నాగమణి (గోకవరం), ఎల్ భూలక్ష్మి (శింగగూడెం), ఎల్.తేరేజమ్మ (గోకవరం), ఎల్ దుర్గాంజలి (తిమ్మక్కపాలెం), కె.ప్రీతి (చార్లెస్‌నగర్)లను విధులలోకి తీసుకోవాలని సందీప్ డిమాండ్ చేశారు. పనిచేసిన పనిదినాలకు వేతనాలు చెల్లించకుండా కొత్తగా తీసుకున్న వారి ఖాతాలలో నగదు చెల్లించడం దారుణమని అన్నారు. వారిని విధుల్లోకి తీసుకోని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.